31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 21 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## తెలంగాణ పునః నిర్మాణం కేసిఆర్‌తోనే సాధ్యం

- అభివృద్ధికి రాజకీయాలు లేవు
- అభివృద్ధికి సంకేతం బిఆర్ఎస్
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయడం లేదు.
- నాపై కాంగ్రెస్ వివక్ష చూపడంతోనే రాజీనామా చేశా
- తెలంగాణ పునఃనిర్మాణ యజ్ఞంలో కేసిఆర్‌తో కలిసి పని చేస్తా

మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 20:** తెలంగాణ పునః నిర్మాణం కేసిఆర్‌తోనే సాధ్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయడం లేదని, తనపై కాంగ్రెస్ వివక్ష చూపడంతోనే రాజీనామా చేశానని, తెలంగాణ పునఃనిర్మాణ యజ్ఞంలో కేసిఆర్తో కలిసి పని చేస్తానని మాజీ మం త్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు మాజీ సీఎం కేసిఆర్ తో ఆయన హాజరయ్యారు. మాజీ మంత్రి జీవన్రెడ్డికి కేసిఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల ప్రజలు తనను 6 సార్లు ఎమ్మెల్యేగా, 1 సారి ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే తాను ఈ స్థాయికి ఎదిగానని, కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల సైనికుడిగా -2లో




- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారు.
- ఆరునూరైన వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..
- జీవన్‌రెడ్డికి పదవులు కొత్తకాదు.. తెలంగాణ పునఃనిర్మాణానికి కలిసి పని చేస్తున్నాం.
- పార్టీ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డిని నియమిస్తున్నా..
- అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉన్న తెలంగాణను నాశనం చేస్తున్నారు.
- బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 20 :** తెలంగాణ పునః నిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాల్సిందేనని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారని, ఆరునూరైన వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరయ్యారు. హెలిక్యాప్టర్ లో జగిత్యాల కలెక్టరేట్ వద్దకు చేరుకున్న కేసిఆర్కు మాజీ మంత్రి జీవన్రెడ్డి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి చేరుకున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డికి, ఆయన అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ జీవన్ రెడ్డి, తాను 45 ఏళ్లుగా దగ్గరి స్నేహితులమని, భిన్న రాజకీయ సిద్ధాంతాలతో వేర్వేరు రాజకీయ పార్టీల్లో పని చేశామన్నారు. జీవన్ రెడ్డి 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ పని చేసిన ఆయన నిబద్ధత చాలా గొప్పదన్నారు. జీవన్ రెడ్డికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అభిమానులు, అనుచరులు ఉన్నారని, జీవన్రెడ్డి బిఆర్ఎస్లో చేరితే ఎలా ఉంటుందని సర్వే చేస్తే జీవన్రెడ్డి బిఆర్ఎస్లో చేరితే దాని ప్రభావం రాష్ట్రంలో చాలా గొప్పగా ఉంటుందని సర్వేలు వెల్లడించాయన్నారు.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డిని నియమిస్తున్నా..

జీవన్ రెడ్డికి పదవులు కొత్త కాదని, సమితి అధ్యక్షునిగా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమై, 6 సార్లు ఎమ్మెల్యే, 1 సారి ఎమ్మెల్సీ, రెండు సార్లు మంత్రిగా కొనసాగారని, ఆయన సేవలు తెలంగాణ -2లో




### సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే

### దాచిన దాగని నిజాలను ప్రకృతి బయటపెట్టింది

### కాళేశ్వరం అవినీతిలో కెసిఆర్ హరీష్ రావులు ద్రోహులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాటారం)** ఏప్రిల్ 20. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే పెద్ద పెద్ద ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకి దక్కుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975 లో జలగం వెంగళ రావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకొని ప్రాజెక్టులు నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఆ తర్వాత వైఎస్ హయాంలో 2009 లో 38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారు అనే స్పష్టం చేశారు.ప్రాణహిత చేవెళ్లకు 11,700 కోట్లు ఖర్చు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రాణహిత చేవేళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కేసీఆర్ రిడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారు అని ఆరోపించారు.అంచనాలను 1 లక్షా 50 వేల కోట్లకు కెసిఆర్ పెంచడం జరిగిందని అన్నారు. 2016 లో మొదలు పెట్టిన మేడిగడ్డను 2019 లో పూర్తిచేశామని ప్రారంభించారు అని ఇది ప్రపంచంలోనే అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందిన ఘనత కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులదని అన్నారు. 2023 లో మేడిగడ్డ కుప్పకూలింది నాసిరకంతో మేడిగడ్డ కూలిపోవడం జరిగిందని ఇటువంటి నిర్మాణం వల్ల తెలంగాణ సొమ్ము ఎంతో వ్యర్థమైందని అన్నారు.అన్నిటిని దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పోందాలనుకున్నారు కానీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉండి పట్టం కట్టారని అన్నారు.దాచినా దాగని నిజాలను ప్రకృతి బయటపెట్టింది టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని బయటపెట్టిందని తెలిపారు.ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1 న ఎన్ డి ఎస్ ఏ ప్రాథమిక రిపోర్ట్ కెసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందీ అని స్పష్టం చేశారు.ఆ నివేదికను కెసిఆర్ పట్టించుకోలేదు అన్నారు.

**కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి**

కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాటారం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ఫ్రీ, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని -2లో

## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**చురకలు ప్రతినిధి, బిర్పూర్ ఏప్రిల్ 20 :** పోషణ పక్వాడలో భాగంగా బీర్పూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్య కంప్లీట్ చేసుకున్న పిల్లలకి అసెస్మెంట్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ అభ్యసించిన పిల్లలకి చురుకుదనము మెమరీ పవర్ ఎక్కువగా ఉంటుందని పిల్లల యొక్క అన్ని అభివృద్ధిలో ఈ యొక్క పూర్వ ప్రాథమిక విద్య లో చెందుతాయని అని అన్నారు ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చేటువంటి ప్రతి సేవను ప్రతి ఒక్కరూ పొందగలరని మీ యొక్క పిల్లల భవిష్యత్తు కి మీరు తొలి అడుగు అని ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కూడా వివరిస్తూ ఆరు నెలల వయసు నిండిన పిల్లలకి అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్స్ సత్య గోదావరి సోనా పిల్లలు మరియు తల్లులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌చే ఎంపీడీవోల సంఘం నూతన డైరీ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ చే ఎంపీడీవోల సంఘం నూతన డైరీ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరణ చేశారు.

## గుడుంబా అమ్ముతున్న నలుగురి పట్టివేత

### -గుడుంబా స్వాధీనం : వీర్నపల్లి ఎస్ఐ వి.లక్ష్మణ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20 :** వీర్నపల్లి మండలం బంజేరు గ్రామం కోక్యా తండాలో అక్రమంగా గుడుంబా అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు, వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.లక్ష్మణ్ సిబ్బంది అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా నలుగురు వ్యక్తులు తమ ఇళ్ల వద్ద అక్రమంగా గుడుంబా అమ్ముతున్నట్లు గుర్తించి,వారిని పట్టుకొని గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను సుమారు 200 లీటర్ల వరకు ధ్వంసం చేశారు.ఈ ఘటనకు సంబంధించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలపై సమాచారం అందించాలని,చట్టాన్ని గౌరవించాలని వీర్నపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ పునః నిర్మాణం కేసీఆర్‌తోనే సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...**
కొనసాగాన న్నారు. తన నాలుగు దశాబ్దాల రాజకీ య జీవితంలో తాను కాంగ్రెస్ పార్టీకి చేసి సేవ, కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి పని చేస్తే తనకు చివరికి మిగిలింది ఏమి టన్నారు. కేసిఆర్ పాత స్నేహితులమని, వేర్వేరు రాజకీయ సిద్ధాంతాల కారణంగా వేర్వేరు పార్టీల్లో పని చేశామన్నారు. తెలంగాణ ప్రజలను జాగృతం చేసి 60 ఏళ్ల స్వరాష్ట్ర తెలంగాణ కలను సాకారం చేసిన ఉద్యమ నాయకుడు కేసిఆర్ అని, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత కేసిఆర్కు దక్కుతుందన్నారు. మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పని చేయడం లేదన్నారు. కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మాట తప్పారని, రైతు భరోసాగా రైతులకు రూ.15వేల సాయాన్ని అందిస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు. పంటల భీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతున్నారన్నారు. కేసిఆర్ అంటే తనకు మొదటి నుంచే గౌరవమని, 2014లో సీఎంగా కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన కేసిఆర్కు తాను బోర్నపల్లి బ్రిడ్జికి నిధులు కేటాయించాలని కోరగా, ఆ వేదిక నుండి బ్రిడ్జి నిర్మాణానికి రూ.75 కోట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. కేసిఆర్ తన దూరదృష్టితో 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఓ మెడికల్ కాలేజిని ఏర్పాటు చేయడంతో ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందుతున్నాయన్నారు. గిరిజనుల రిజర్వేషన్ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచారని, బిసి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్య వసతి కల్పించారన్నారు. వైఎస్ హయంలో నిర్దేశిత సమయంలో రైతులకు ఉచిత వి ద్యుత్ అమలు అయ్యేదని, కేసిఆర్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించారన్నారు. ప్రాణహిత, గోదావరి, మానేరు జలాలను సద్వినియోగం చేసుకోవడానికి మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని మరమ్మత్తు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ఒకవేళ కరువు వస్తే ఇక్కడి రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కేసిఆర్ జగిత్యాలకు వస్తున్నారని, నేడు సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళ్లారని, ఇప్పటి వరకు గుర్తు రాని రైతుభరోసా అక్కడి నుండి విడుదల చేశారన్నారు. తెలంగాణ పునః నిర్మాణం కేసిఆర్తోనే సాధ్యమని, రేవంత్ పోవాలి.. కేసిఆర్ రావాలి, కాంగ్రెస్ పోవాలి....బిఆర్ఎస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, తన శేష జీవిత లక్ష్యం ఒకటేనని కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని ఆకాంక్షించారు. జీవన్ రెడ్డితో పాటు కేసిఆర్ సమక్షంలో పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్పర్సన్, పలు వార్డుల కౌన్సిలర్లు, పలుగ్రామాల సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, జీవన్రెడ్డి అను చరులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# తెలంగాణ పునఃనిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాల్సిందే

**మొదటి పేజీ తరువాయి...** రాష్ట్రానికి అవసరమని గుర్తించి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించామన్నారు. ఈ సభ నుండి జీవన్రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు కేసిఆర్ ప్రకటించారు. జీవన్ రెడ్డి సేవలు కేవలం జగిత్యాల ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ రాష్ట్రానికి అవసరమని, ఆరునూరైన తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, ఆయన సేవలు పార్టీకే కాకుండా రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా బ్రహ్మండమైన సేవలు అందిస్తారన్నారు.

**రైతుబంధుకు రాం..రాం..**
**దళితబంధుకు జైభీమ్...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రూ.73వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేశామని, ఈ ప్రభుత్వం రైతులకు యూరియా సంచి సమయానికి ఇచ్చే పరిస్థితి లేదని ఏద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో తాను సభల్లో చెప్పిన వినకుండా కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని, బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీతో కేవలం 1.7 శాతం ఓట్లు మాత్రమే తక్కువ వచ్చాయని, రానున్న రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని, రైతులకు పెట్టుబడి సాయం, దళితులకు దళితబంధు, బిసిలకు బిసి బంధు, విద్యార్థులకు ఫీజు రియింబర్మెంట్, యాదవులకు గొర్రె పిల్లల పంపిణీ, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ వంటి పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక ఆదాయం ఎందుకు దిగజారి పోయిందని, బిఆర్ఎస్ హాయంలో ఎకరానికి కోట్ల రూపాయాలు ధర పలికాయని, రియల్ ఏస్టేట్ రంగాన్ని భ్రష్టు పట్టించారని, ప్రస్తుతం భూములు అమ్మేవారే తప్పా కొనేవారు దిక్కులేరని ఈ పరిస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. మిషన్ భగరీ థ ద్వారా నాడు ఇంటింటికి పైపులైన్ ఏర్పాటు చేసి నీళ్లు అందించామని ఇప్పుడు ఎందుకు నీళ్లు వస్తలేవని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వచ్చిన కరెంటు ఇప్పుడు ఎందుకు పోతుందని, 2023లో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిని 20వేల మెగావాట్లకు పెంచామని గుర్తు చేశారు.

**కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారు...**

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారని, రైతుబంధు సాయాన్ని రూ.15వేలకు, ఆసరా పెన్షన్లను రూ.2వేల నుండి 4వేలకు, వికలాంగుల పెన్షన్ను రూ.4వేల నుండి రూ.6వేలకు పెంచుతామని, ఇలాంటి ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదని, సాగు చేసిన పంటలను సరిగా కొనుగోలు చేయడం, కొనుగోలు చేసిన సమయానికి డబ్బులు చెల్లించకుండా రైతులను గోస పెడుతున్నారన్నారు. వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇస్తామని, వృద్ధులు, వితంతువులుకు రూ.4వేల పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500 సహాయం అందిస్తామని, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని మాట ఇచ్చి తప్పారని కాంగ్రెస్ పార్టీకి ప్రజలను మోసం చేయడం కొత్తకాదన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా, చిల్లర మాటలతోనే కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ పునఃనిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాల్సిందే... తెలంగాణ పునఃనిర్మాణ యజ్ఞం 1978లో జరిగిన జగిత్యాల జైత్రయాత్ర జరిగిన ఈ సభాస్థలి నుండి ప్రారంభం కానుందన్నారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్గా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా అన్ని రంగాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్ల సమయం ఇచ్చామని, తాము నిర్మాణాత్మకంగా పని చేసి చాలా అంశాల్లో తెలంగాణను నంబర్ వన్గా నిలిపి పొదరిల్లుగా మార్చి కాంగ్రెస్ పార్టీకి అప్పగించామన్నారు. రాష్ట్రాన్ని మరింతా బాగు చేస్తారని అనుకుంటే కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, తెలంగాణ మళ్లీ సస్యశ్యామలం చేసుకోవాలంటే తెలంగాణ పునఃనిర్మాణ యజ్ఞం జగిత్యాల నుండే ప్రారంభం కావాలన్నారు.. జీవన్రెడ్డితో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ కేసిఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, ఎమ్మెల్సీలు ఎల్.రమణ, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్రెడ్డి, డా.కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్లు తుల ఉమ, దావ వసంత సురేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే ప్రాజెక్టులు

**మొదటి పేజీ తరువాయి...**ప్రతి రైతులు చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు,. రాబోవు ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే మన అందరి ధ్యేయమని అన్నారు. అవినీతి బి ఆర్ ఎస్ కు తెలంగాణలో స్థానం లేదని ప్రజలు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని బిఆర్ఎస్కు మళ్ళీ చుక్కెదురు కాక తప్పదని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గడ్డం వివేక్ వెంకటస్వామి పొన్నం ప్రభాకర్ అట్లూరి లక్ష్మణ్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, షీలారపు మల్లయ్య, ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 20 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత,బి.రాజ గౌడ్,కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి,నరసింహా రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

**-ఐసిడిఎస్ కోరుట్ల సూపర్వైజర్ : అలువాల భారతి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 20 :** సంపూర్ణ పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం తీసుకుంటేనే మనిషి పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ కోరుట్ల సూపర్వైజర్ అలువాల భారతి తెలిపారుమహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణంలోని సాయిరాం నగర్ 1వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషక పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలువాల భారతి మాట్లా డుతూ గర్భిణీస్త్రీలు బాలింతలు మరియు 0-6 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన పోషకా హారంపై అవగాహన కల్పించారు జంక్ ఫుడ్‌ను నివారించి ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు .అలాగే 3-6 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అక్కడ వారికి ఆటపాటలతో పాటు ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ అంగన్‌వాడీ టీచర్లు టీ. శోభారాణి సి.హెచ్.మాధవి బి. శంకరమ్మ ఆయా విజయ చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి
# కళ్యాణ మహోత్సవం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 20 :** మండల జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందమాంబ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణ కార్యక్రమలో భాగంగా ఉదయం నుంచి భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపగా కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు బొమ్మెన రఘుపతి ఆచారి,కోశాధికారి బెజ్జారపు వినోద్, ఉపాధ్యక్షులు పూసాల నాగభూషణ్,కార్యదర్శి పూసల రంజీత్ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీమంత్రి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 20 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.కొప్పుల జన్మదినం సందర్భంగా స్థానిక లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తర్వాత నంది చౌక్ వద్ద బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ సంగి సత్తెమ్మ, ధర్మపురి మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్,పట్టణ కన్వీనర్ బండారి రంజిత్,నాయకులు ఓడ్నాల మల్లేశం, సంగి శేఖర్,చిలువేరి శ్యాంసుందర్ ,పెరుమాండ్ల ఎల్లగౌడ్, చిర్నేని నర్సయ్య,బండారి అశోక్,చుక్క రవి,బాకీ శేఖర్,అనంతుల విజయలక్ష్మి,ఎండీ షమీమా,తరాల కార్తీక్,సయ్యద్ ఆసిఫ్,జెట్టి రాజన్న, ఆనందాసు శ్రీనివాస్, స్తంభంకాడి మహేష్,నక్క రాజేందర్, ముత్తినేని లక్ష్మణ్,మామిడి శ్రీనివాస్ ,అక్కనపెల్లి సురేందర్, చల్ల రవి,కాశెట్టి విజయ్,కుక్కల గంగారెడ్డి, ,అనంతుల లక్ష్మణ్, రాజిరెడ్డి,అంబటి లక్ష్మణ్,,మున్నా, తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేసిఆర్ సభకు తరలిన కార్యకర్తలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో జరిగిన మాజీ సీఎం కేసిఆర్ బహిరంగ సభకు సోమవారం సీనియర్ నాయకులు మునీరోద్దీన్ మున్నా ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మినీస్టేడియంకు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, బాబా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవృద్ధులకు ఆవిర్భావ సాయం



**చురకలు విలేకరి, జగిత్యాల,ఏప్రిల్ 20 :** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 12మంది పేద వృద్ధులకు నూతన వస్త్రాలు, గొడుగులు,పాదరక్షలు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అందజేసి సన్మానించారు.సోమవారం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వం ముందుంచిన 63డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావ్, నాయకులు సత్యనారాయణ,ఎం.డీ. యాకూబ్,నారాయణ,సయ్యద్ యూసుఫ్,రాజేశ్వర్,ఎం.డీ.ఎక్బల్,పబ్బా శివా నందం,కుందేళ్ల మురళి, కండ్లే గంగాధర్,రెవిన్యూ యాకూబ్,విజయ లక్ష్మి,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు రాకేష్‌కు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,ఏప్రిల్ 20 :** మెట్‌పల్లి మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఆకుల రాకేష్ పటేల్ ఎన్నికవ్వగా సోమవారం గ్రామపాలకవర్గం సర్పంచ్ కనగందుల లక్ష్మి ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఆకుల రాకేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.మండల ఫోరం అధ్యక్షుడు ఎన్నికపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఇందులో కనగందుల సంజీవ్, కార్యదర్శి భూమేశ్వర్, గ్రామ పాలకవర్గం మరియు గ్రామస్తులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఏర్పాటు



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 20 :** మండలంలోని కమలాపూర్ గ్రామంలో భక్తఆంజనేయస్వామి దేవాలయకమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామసర్పంచ్ కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో నూతనకమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా కొండపల్లి సుధాకర్ రావు వైస్ చైర్మన్‌గా దిటి లక్ష్మణుల ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి లక్ష్మణ్, చెన్నోజి ప్రసాద్,మల్లేశం గౌడ్,వినయ్ కుమ్మరి రాజన్న,మంగన్న,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల ఖిల్లాలో ఐక్యతారాగం

**-కేసీఆర్ సమక్షంలో కండువా కప్పుకున్న జీవన్ రెడ్డి**
**-రైతు బంధుకు రాంరాం.. రుణమాఫీకి మంగళం**
**-జగిత్యాల సభలో పాలకుల వైఫల్యాలపై ధ్వజం**



**రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్... 9440595494**

తెలంగాణ రాజకీయ యవనికపై జగిత్యాల గడ్డ మరో చారిత్రాత్మక ఘట్టానికి సజీవ సాక్ష్యంగా నిలిచింది. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి భారత్ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడం కేవలం ఒక పార్టీ మార్పిడిగానే కాకుండా, మారుతున్న రాజకీయ సమీకరణాలకు సంకేతంగా నిలిచింది. జగిత్యాల వేదికగా జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ' ఒక రాజకీయ తుఫానును తలపించింది. హెలికాప్టర్‌లో కేసీఆర్ వెంట దేశపతి శ్రీనివాస్, జోగినపల్లి సంతోష్ కుమార్ రాగా, వేదికపై మాజీ స్పీకర్ మధుసూదనా చారి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేల సమక్షంలో ఈ చేరికల పర్వం అత్యంత వైభవంగా సాగింది. జిల్లా భారాస అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఆహ్వాన వచనాలతో ప్రారంభమైన ఈ సభ, తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. కొప్పుల ఈశ్వర్ ప్రసంగిస్తూ, జగిత్యాల గడ్డ ఎప్పుడూ ఉద్యమాల వెంటే నిలిచిందని, జీవన్ రెడ్డి వంటి మేధావి భారాసలోకి రావడం పార్టీకి కొండంత అండ అని అభివర్ణించారు. కేసీఆర్ స్వయంగా జీవన్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దృశ్యం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ జగిత్యాల ఎప్పుడూ అభివృద్ధికి అండగా ఉంటుందని, నేడు ఆ అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని పేర్కొన్నారు.జీవన్ రెడ్డి తన ప్రసంగంలో తన నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రయాణాన్ని సింహావలోకనం చేసుకున్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం తనదని, నాడు కేసీఆర్ ఆహ్వానించినా కాంగ్రెస్ పట్ల విధేయతతో ఆ పార్టీ బలోపేతానికి కృషి చేశానని గుర్తు చేసుకున్నారు. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రజలకు జరుగుతున్న అన్యాయం తనను కలచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ గారు పెద్ద మనసుతో నాకు చేయూతనిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన ఒక్కడే బయలుదేరితే సమాజం అంతా ఆయన వెనుక నడిచింది. నేడు తెలంగాణ పునర్నిర్మాణం కోసం మళ్ళీ ఆయన నాయకత్వం అనివార్యం" అని జీవన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. తన రాజకీయ జీవితపు చివరి దశలో కేసీఆర్ అందిస్తున్న సహకారం మరవలేనిదని, రాష్ట్రానికి పట్టిన 'శని పీడ' వదలాలన్నదే తన ఏకైక లక్ష్యమని ఆయన భావోద్వేగంతో పలికారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యమని, జగిత్యాల ప్రజలతో కేసీఆర్‌కు ఉన్న బాల్య అనుబంధం ఈ ప్రాంత అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, జీవన్ రెడ్డిని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించి,భవిష్యత్తులో ప్రభుత్వం ఏర్పడ్డాక ఆయనకు సముచితమైన పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. జీవన్ రెడ్డితో తనకున్న 40 ఏళ్ల మైత్రిని గుర్తు చేసుకుంటూ, ఆయన నిబద్ధత మరియు ధైర్యం రాజకీయ నేతలకు ఆదర్శమని కొనియాడారు. "తెలంగాణ కష్టకాలంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో తెలంగాణ పేరు ఎత్తే పరిస్థితి కూడా లేదు. రైతులు ఆగమాగమై బతుకుదెరువు కోసం దుబాయ్ వలసలు పోయారు. గంజి కేంద్రాలు నడిచిన ఆ రోజులను మనం మర్చిపోకూడదు" అని కేసీఆర్ గతాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో కరెంటు ఛార్జీల పెంపును నిరసిస్తూ తాను చేసిన పోరాటాన్ని, రాజీనామాను ప్రస్తావిస్తూ, తెలంగాణ సాధన కోసం చేసిన అలుపెరగని కృషినే మిషన్ కాకతీయ, రైతు బంధు వంటి పథకాలకు పునాది అని వివరించారు. ఇంటింటికీ తాగునీరు అందించే వరకు ఓట్లు అడగనని నాడు అసెంబ్లీలో సవాల్ చేసి గెలిచానని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను గాలికొదిలేసిందని విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. "రైతు బంధుకు రాంరాం చెప్పారు, రుణమాఫీ పేరుతో రైతులను వంచించారు. కనీసం యూరియా బస్తా కూడా ఇచ్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదు" అని ఎద్దేవా చేశారు. 75 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన తమ ప్రభుత్వానిది చేతల పాలన అయితే, నేటి ప్రభుత్వానిది వట్టి మాటల పాలన అని దుయ్యబట్టారు. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు, పీఆర్సీ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రాథమిక అవసరాలను కూడా తీర్చలేకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో స్కామ్‌లు, భూకబ్జాలు,దోపిడీ పెచ్చుమీరిపోయాయని, ప్రజల క్షేమం కంటే అధికార దాహమే పాలకులకు ఎక్కువైందని ఆరోపించారు.హైడ్రా వంటి సంస్థల పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని,తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీటిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రసంగం పొడవునా ప్రస్తుత ప్రభుత్వ అసమర్థతను,బిఆర్ఎస్ అభివృద్ధి మంత్రాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు.జగిత్యాల సభ కేవలం ఒక నియోజకవర్గ సభగా కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ చైతన్యాన్ని రగిలించే దిక్సూచిగా మారింది. కౌశిక్ రెడ్డి,రవిశంకర్, నారదాసు,దావ వసంత వంటి నేతల సమక్షంలో జరిగిన ఈ సభ,తెలంగాణ రాజకీయా ల్లో కేసీఆర్ మార్కు విశ్లేషణకు, జీవన్ రెడ్డి మార్కు అనుభవానికి ఒక సంగమంగా నిలిచింది. ప్రజల ఆశీస్సులు మళ్ళీ భారాసకే ఉంటాయని, వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లుగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని కేసీఆర్ చేసిన హెచ్చరిక సభికుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పాత కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో జీవన్ రెడ్డి పాత్రను శ్లాఘిస్తూనే, రాబోయే రోజుల్లో ఐక్యంగా ముందుకు సాగుతామన్న కేసీఆర్ మాటలు రాజకీయ వర్గాల్లో కొత్త ఆశలు రేకెత్తించాయి. సాంస్కృతిక సారథుల కళా ప్రదర్శనలు, కార్యకర్తల జయజయధ్వానాల మధ్య ముగిసిన ఈ సభ, తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది.విద్యాసాగర్ రావు నాయకత్వం లో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో సాగడం, సీనియర్ నేతలందరూ ఒకే తాటిపైకి రావడం పార్టీకి ఉన్న ప్రజాదరణను ప్రతిబింబించింది. మొత్తం మీద, జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ కేసీఆర్ రాజకీయ చతురతను,జీవన్ రెడ్డి అనుభవాన్ని జోడించి రాష్ట్ర రాజకీయా ల్లో ఒక పెను మార్పుకు శ్రీకారం చుట్టింది.

# హుజూరాబాద్ డంప్ యార్డ్‌పై బీజేపీ యుద్ధభేరీ

**-బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 20 :** హుజూరాబాద్ శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ యుద్ధ భేరీ మోగించింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, దీక్షలుసహా వివిధ రూపాల్లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చే దాకా పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతోంది. బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యం లో హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో భేటీ అయ్యారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో హుజూరాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

## హెచ్. పీ.వి వ్యాక్సినేషన్ కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల,ఏప్రిల్ 20 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప అధికారి ఆధ్వర్యంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ పైన కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన, వాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క అమ్మాయి హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు టెన్త్ క్లాస్ పరీక్షలు ముగియడంతో ఎక్కువ మంది పిల్లలను వ్యాక్సిన్ వేయించాలని కోరారు.14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలలోపు అమ్మాయిలకు ఇదొక చక్కని అవకాశం అని తెలిపారు.హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందని, అమ్మాయిలు అందరూ తప్పకుండా వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్.నరేష్,డాక్టర్ ఈ.పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వీ.రాజశేఖర్,హెల్త్ సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు,స్టాఫ్ నర్స్ లావణ్య,శ్రీజ,ఫార్మసిస్ట్ శ్రీలత,ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,ఏప్రిల్ 20 :** పౌష్టికాహారంతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చిన్నారుల ఎదుగుదలకు ప్రతిఒక్కరికి పాత్ర ఎంతో కీలకం అంటూ అంగన్వాడీ సూపర్వైజర్ షమీమ్ సుల్తానా అన్నారు. సోమవారం మండలంలోని చెర్లకొండాపూర్,రాజేశ్వర్ రావుపేట గ్రామ అంగన్వాడి కేంద్రాలలో పోషన్ పక్వాడ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గర్భిణీ, బాలింతలకు మరియు కిశోర బాలికలకు పౌష్టికాహార ప్రాముఖ్యత మరియు పర్సనల్ హైజిన్,గుడ్- బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస మరియు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమలను జరిపారు. ఇందులో సర్పంచులు లాస్య ఆనంద్,కాట లక్ష్మి శ్రీధర్,ఉపసర్పంచ్ ఏపూరి రచన రాజ్ కుమార్,ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు సుమలత,రజిత ఆయాలు పాల్గొన్నారు.

## అరబిందో స్కూల్‌లో ఘనంగా కిండర్ గార్డెన్



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 20 :** మండలంలోని నెరేళ్ల గ్రామంలో ని అరబిందో ప్రీ ప్రైమరీ స్కూల్‌లో సోమవారం రోజున యూకెజి విద్యార్థులకు కిండర్ గార్డెన్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు ఉన్నత బాల విహార్ తరగతి ముగించుకొని 1వ తరగతిలోకి వెళ్తున్న సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ జాజాల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ చిన్నారులను ప్రోత్సహిస్తు వారికి ప్రశంస పత్రం అందచేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఇంచార్జ్ లు రామగారి సంధ్య, పురంశెట్టి హరీష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డుపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో?

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డు రద్దు చేయాలంటూ.. పెద్ద ఎత్తున గత 25 రోజులుగా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు జరుగుతున్నాయి. అన్ని పార్టీలు డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు,కుల,వృత్తి, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళనల్లో పాల్గొన్నాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒకరోజు బంద్ కు పిలుపునివ్వడంతో పాటు ఒకరోజు దీక్షలో పాల్గొన్నారు. పలుసార్లు జె ఏ సి శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అసెంబ్లీలోనూ డంపింగ్ యార్డ్ అంశాన్ని ప్రస్తావించారు.అలాగే హైదరాబాద్ లోనూ.. మీడియాతో మాట్లాడి తన గళాన్ని వివరించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ డంపింగ్



యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కూడా జెఏసి దీక్ష శిబిరాన్ని సందర్శించి ప్రభుత్వం దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

**కాంగ్రెస్ వైఖరి ఏమిటి?**

డంపింగ్ యార్డు రద్దు చేయాలంటూ..ఒకవైపు నిరసనలు జరుగుతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పలుసార్లు జె ఏ సి దీక్ష శిబిరాన్ని సందర్శించారు.దీన్ని బిఆర్ ఎస్ ప్రభుత్వహయాంలోనే ప్రతిపాదించారని ఆరోపించారు. కానీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దీన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి సంబంధించిన ఏ ఒక్క ఆధారం చూపించినా తాను రాజీనామా చేస్తానని సవాల్ చేసారు. కాగా డంపింగ్ యార్డుపై ఎవరు ఎప్పుడు నిర్ణయం తీసుకున్నారన్న విషయం పక్కనబెడితే..ప్రస్తుతం అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అయినందున.. ప్రజలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నందున, ఆందోళనలు జరుగుతున్నందున, నిజానికి కాలుష్యం ఎక్కువై పర్యావరణానికి,ప్రజలకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రద్దు చేయించాల్సిన బాధ్యత అధికార కాంగ్రెస్ పార్టీపైనే ఉంది.లేకుంటే.. వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలపై డంపింగ్ యార్డ్ ప్రభావం పడే అవకాశం ఉందనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. ఏదిఏమైనా డంపింగ్ యార్డ్ అంశాన్ని అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున.. రద్దు చేయించేందుకు ఆ పార్టీ నేతలు అవసరమైతే.. ముఖ్యమంత్రిని కలవాలని, ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన చేయించాలని, డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా ఉన్న వేరే ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

### క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్**




**మంథని, ఏప్రిల్ 20 (చురకలు ప్రతినిధి) :** జర్నలిస్టుల పిల్లలు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు.ఆదివారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో 975 అత్యధిక మార్కులు సాధించిన సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్- అనిత దంపతుల కుమార్తె పెండ్యాల శ్రీనిధిని ప్రెస్ క్లబ్ మంథని సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి శ్రీనిధి ని అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంకరి కుమార్, పోతరాజు సమ్మయ్యలు మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జర్నలిస్టుల పిల్లలకు సూచించారు. మార్కులు కొలమానంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలన్నారు.మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శ్రీనిధి లాంటి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో అధ్యాపకులు ప్రముఖ పాత్ర పోషించారని వారిని కూడా అభినందిస్తున్నామన్నారు.శ్రీనిధి ప్రపంచ స్థాయి పోటీతత్వాన్ని అలవరచుకోని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలు టెన్షన్ నుండి రిలీఫ్ అయి సరదాగా గడిపారు.సంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి ఆనందించారు. అందరూ కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్క్లబ్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్,సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు,కోశాధికారి తగరం రాజు,సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి,కొమురోజు చంద్రమోహన్,అంకరి ప్రకాష్,కంది కృష్ణారెడ్డి,ఆర్ల బాపు,లక్కాకుల నాగరాజు,ఒజ్జల శ్రీనివాస్,బాసాని సాగర్,కేసారపు రవిలతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ సుహాసిని**

**-ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 20 :** హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చురుకుగా సాగుతోందని, అర్హులైన అందరికీ రాబోయే కాలంలో ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని స్థానిక మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని అన్నారు.హుజురాబాద్ పట్టణంతో పాటు పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళను మునిసిపల్ చైర్పర్సన్ ఆర్ సుహాసిని సోమవారం ప్రారంభించారు.కొత్తగా నిర్మించి న ఇందిర మహిళలకు రిబ్బన్ కట్ చేయడంతో పాటు పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించడం సంతోషంగా ఉందని, లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషం కనిపిస్తోందని,ప్రభుత్వం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని తెలిపారు. ప్రస్తుతం స్థలాలు ఉన్నవారికి గృహాల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని,రాబోయే కాలంలో హుజురాబాద్లో నిర్మించిన గృహాలను కూడా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు పొందడానికి అర్హులైనవారు మునిసిపాలిటీలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు వాటి ని పరిశీలిస్తారని వెల్లడించారు.గృహాలు లేనివారికి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని భరోసా ఇస్తాయని ఆమె గుర్తుచేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేలాదిమందికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని తెలిపారు .కాంగ్రెస్పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సమస్యల ను ముఖ్యమంత్రి దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20 :** ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో చిలుక గోరింకల్లా మరెన్నో వివాహా వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి విగ్రహప్రతిష్ట గజస్తంభ ప్రతిష్టోత్సవ కార్యక్రమంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ గడ్డం నరసయ్యలతో కలిసి పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌బాయ్ కొండాపురం శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్ సూడిది రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి నంది కిషన్ గుర్రాల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు చెన్ని బాబు పద్మా రెడ్డి గుడ్ల శ్రీనివాస్ తదితరులు ఆది శ్రీనివాస్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## జన్మదినాన నేత్రదానానికి ముందుకు

**-స్ఫూర్తిగా నిలిచిన కోటక్ మహీంద్ర బ్యాంకు టీమ్ లీడర్ బొజ్జ అరుణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 20 :** జన్మదినాన్ని పురస్కరించుకొని నేత్రదానానికి అంగీకారం తెలుపుతూ ఆదర్శంగా నిలిచారు కరీంనగర్‌కు చెందిన కోటక్ మహీంద్ర బ్యాంకు టీమ్ లీడర్ బొజ్జ అరుణ్ కుమార్. సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నేత్రదానానికి సంబంధించిన పత్రాలపై సంతకం చేసి పట్టణ కో-కన్వీనర్ ఎస్. రాజకనకయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయనకు ఐడీ కార్డు, అభినందన సర్టిఫికెట్‌ను అందించారు.జన్మదినాన ఈ విధంగా నేత్రదానానికి ముందుకు రావడం ద్వారా తోటి ఉద్యోగులకు, యువతకు అరుణ్ కుమార్ ఆదర్శంగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సలహాదారులు తాడూరి కరుణాకర్, పట్టణ కన్వీనర్ యన్. కనకయ్య, కో-కన్వీనర్ ఎస్. రాజకనకయ్య, ఎస్. ప్రభాకర్, టి. వాసు, బి. శంకర్ గౌడ్, బి. కిషన్, మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.అలాగే మిత్రులు గంట రాకేష్, చందా ప్రదీప్, జె. విక్కి, శీలారపు హరీష్, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డా. భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ఎల్. చంద్రమౌళి తదితరులు అరుణ్ కుమార్‌ను అభినందించారు.

## సెన్సెస్ శిక్షణ సమయాన్ని మార్చాలి

**చురకలు విలేకరి, జగిత్యాల,ఏప్రిల్ 20 :** అధిక వేడిమి దృష్ట్యా సెన్సస్ ట్రైనింగ్ క్లాసుల సమయాన్ని సవరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భుమేష్వర్ కోరారు. ఉదయం 9గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఉన్న ఉన్న సమయాన్ని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించాలని ఈ మేరకు సెన్సస్ డైరెక్టర్ భారతి హెులికేరికి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పక్షాన కలిసి వినతిపత్రం అందజేశారని పేర్కొన్నారు. డైరెక్టర్ ఆ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్లకు పంపిస్తామని, వారే స్థానికంగా నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారని తెలియజేశారు.

# ఉద్యోగుల జిపిఎఫ్ డబ్బులు ఉద్యోగులకు ఇవ్వండి

**-ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్, 20 :** రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెల తన తన యొక్క జీతములో నుండి ప్రతి ఒక్క ఉద్యోగి జిపిఎఫ్ ప్రభుత్వ ఖాతాలో డబ్బులను అవసరాల నిమిత్తం తీసుకోవచ్చని కొంత డబ్బులను జిపిఎఫ్ ఖాతాలో జమ చేస్తారు ప్రభుత్వ ఉద్యోగులు అలాంటి జిపిఎఫ్ ఖాతాలో ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం అవసరాల నిమిత్తం వాడుకోవటం చాలా బాధాకరమైన విషయం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉపాధ్యాయులు కార్మికులు మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తన నెల జీతం లో నుండి కొన్ని డబ్బులను ప్రతి నెల ప్రతి ఉద్యోగి తన జిపిఎఫ్ ఖాతాలో జమ చేస్తారు ఏదైనా తన కుటుంబంలో అవసరమున్నప్పుడు ఆ డబ్బులను తీసుకోవచ్చని ఉద్దేశముతో జిపిఎఫ్ ఖాతాలో జమ చేసిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం అవసరాల నిమిత్తం వాడుకోవటం చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏ ఏ ప్రభుత్వ ఉద్యోగులు తమ జిపిఎఫ్ ఖాతాలో జమ చేసుకున్న డబ్బులను వెంటనే వారి వారి జిపిఎఫ్ లో వెంటనే జమ చేయాలి మరియు తన జీపీఎఫ్ లో నుండి అవసరాల నిమిత్తం ఆ డబ్బులను తీసుకోవడానికి తమ శాఖ ద్వారా సబ్ ట్రెజరీకి బిల్లును పంపించి టోకెన్ తీసుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వెంటనే జిపిఎఫ్ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసి ఆ ఉద్యోగి తీసుకోవడానికి అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా వెంటనే జోక్యం చేసుకొని ప్రతి ఉద్యోగి జిపిఎఫ్ టోకెన్ తీసుకున్న వారి ఖాతాలలో వెంటనే జిపిఎఫ్ కు సంబంధించిన డబ్బులను వెంటనే మంజూరి చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారందరికీ విజ్ఞప్తి చేశారు జిపిఎఫ్ డబ్బులు వారికి సంబంధించిన డబ్బులను కూడా మంజూరు చేయకపోవడం చాలా అన్యాయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు కనుక ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఎంతమంది తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ టోకెన్ తీసుకున్న ఆ యొక్క వారి ఖాతాలో డబ్బులను వెంటనే మంజూరు చేయాలని మేము దాచుకున్న డబ్బులను మీరు ఎలా వాడుకుంటారో అర్థం అవటం లేదు మాకు రావాల్సిన ఎన్నో రకాల బిల్లులు మెడికల్ సరెండర్ లీవ్ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులను ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం చాలా అన్యాయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు మా ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన ఐదు డిఏలు పిఆర్సి ఇలాంటి ఎన్నో ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల కు సంబంధించిన బిల్లులను అన్నిటిని వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు.

# వన్ ఆసుపత్రి అనుమతిని రద్దు చేయండి

**-ఆరోగ్యశ్రీనీ ఆదాయ వనరుగా మార్చుకొని, కార్పొరేట్ ముసుగులో అక్రమ వసూళ్ల దందాకు తెరలేపారు**

**-ప్రజావాణిలో ఎంఐఎం నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, అన్నేమల్ల సురేశ్ కలెక్టర్ కు ఫిర్యాదు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్, 20 :** ఆరోగ్యశ్రీని ఆదాయ వనరుగా మార్చుకొని నగరంలోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల యజమాన్యాలు, సరైన వైద్యం అందించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, వీరిపై ఏసీబీ లేదా విజిలెన్స్ విచారణ జరిపించాలని, నగరంలోని కోర్టు రోడ్డు లో గల వన్ ఆసుపత్రితో పాటు మరికొన్ని ప్రయివేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించి,వారి అనుమతిని రద్దు చేసి,తక్షణమే సీజ్ చేయాలని కోరుతూ ఎంఐఎం మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్,నాయకుడు అన్నేమల్ల సురేశ్‌లు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.నగరం లోని కోర్టు రోడ్డులో గల వన్ హాస్పిటల్ యాజమాన్యం మరియు ఆ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో గత వారం రోజుల క్రితం ఇద్దరు వేములవాడ వాసులు చనిపోయారన్నారు.వన్ హస్పటల్ యాజమాన్యం మానవత్వాన్ని పూర్తిగా దెబ్బ తీసే విధంగా వ్యవహరించిందని ఆరోపించారు.వైద్యుల నిర్లక్ష్యంతో క్రమేపి వన్ హాస్పిటల్‌లో వైద్యం వికటి స్తూ చనిపోయే వారిసంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని, కేవలం ఆరోగ్యశ్రీ పేరుతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో తమ మార్కెటింగ్ ఏజెంట్ల ద్వారా ఉచిత వైద్యం పేరుతో ప్రజలను ఆకర్షిస్తూ వైద్యం పేరుతో కాజేయడమే లక్ష్యంగా, వైద్యం కోసం వచ్చిన వారి నుండి, వివిధ చికిత్సలు మరియు టెస్టులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావు అంటూ అక్రమంగా డబ్బులు చేస్తున్న వ్యవహా రానికి ఈ వన్ ఆసుపత్రి తో పాటు నగరంలోని పలు కార్పొరేట్ ఆసుపత్రు ల్లో ఇదే వ్యవహారం జరుగుతోందన్నారు .సాహేబ్ బిమృతి అంశంపై కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ ఆసుపత్రి యాజమాన్యంపై, వైద్యులపై కేసు నమోదు అయిందన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లుల కుంభకోణం జరుగుతోందని జిల్లా కలెక్టర్ స్పందించి ఏసీబీ లేదా విజిలెన్స్ అధికారుల చేత ఖచ్చితమైన విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ వన్ ఆసుపత్రి తో పాటు కార్పొరేట్ ముసుగు వేసుకున్న ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించి,సదరు ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలని, ప్రజల ప్రాణాలు పోకుండా రక్షణ కల్పించాలని కోరారు.వన్ ఆసుపత్రి ఎం.డితో పాటు ఈఆపరేషన్లో పాల్గొన్న వైద్యులందరిపై హత్య కేసు నమోదు చేయాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# సాహితీవేత్త తూము నర్సయ్యను అభినందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి)ఏప్రిల్20 :** ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ కృషికి గాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. సోమవారం నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్యను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా(యాంకర్)వ్యవహరిస్తూ, తన వాక్చాతుర్యంతో అతిథులను, ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను,మానవ విలువలను, ప్రకృతి సౌందర్యాన్ని, ప్రేమాను రాగాలను ప్రతిబింబి స్తున్నాయని,క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని, వారి కవితలు పాఠకులను ఆలోచింప జేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య కు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని కవితా సంపుటాలను వెలువరించాలని, సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు.

## పుట్టిన రోజున వెల్లివిరిసిన మానవత

**-చంద్రపాల్ దంపతుల ఆదర్శం**

**-నిరుపేద కుటుంబానికి నిత్యావసరాల అందజేత**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 20 :** తన సతీమణి పుట్టినరోజున ఓ నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించాలనే ఆలోచన రావడం అభినందనీయమని పోతుల చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతులు, కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. సోమవారం స్థానిక చంద్రశేఖర్ నగర్ కు చెందిన పోతుల నీనా మార్గరెట్ పుట్టినరోజును పురస్కరించుకొని భర్త, సింగరేణి విశ్రాంత ఉద్యోగి, ఓసి-1 ఈపీ ఆపరేటర్, కళాకారుడు, క్రీడాకారుడు చంద్రపాల్, కుటుంబ సభ్యులు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక గంగానగర్ లోని లారీ డ్రైవర్ మమతగిరి సతీష్ కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, స్వీట్లు అందజేశారు. లారీ డ్రైవర్ సతీష్ గత ఐదు సంవత్సరాల క్రితం ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాళ్ళు చచ్చుబడి పడకకే పరిమితమయ్యాడు. కుటుంబ పోషణ భారంగా మారిన ఆ కుటుంబం గురించి తెలిసిన చంద్రపాల్.. తన సతీమణి నీనా మార్గరెట్ పుట్టినరోజు పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి సతీష్ ఇంటికి వెళ్లి 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పుట్టినరోజున బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఆర్భాటంగా చేసుకోవడంకన్నా, నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించాలనే ఆలోచన రావడం అభినందనీయమన్నారు. ఇది స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది తమ పుట్టినరోజు, వివాహ దినోత్సవం సందర్భంగా సమాజంలో సాయం కోసం ఎదురుచూస్తున్న వారిని ఇతోధికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ముత్తారం మండలం సీతంపేట సర్పంచ్ గా ఎన్నికైన గంగానగర్ వాసి ఇండ్ల కృష్ణవేణిని ఆత్మీయంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నీనా మార్గరెట్ తో పాటు చంద్రపాల్ కుటుంబ సభ్యులు జాన్ ఈవెన్, శాంతి నిరీక్షణ, ఫౌండేషన్ నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, మేజిక్ రాజా, హరి, అంజన్న, బోడకుంట వెంకట్రాజం, వెంకటలక్ష్మి, తిరుపతి, సిద్ధూ, సతీష్ భార్య ఉమ తదితరులున్నారు.

## షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎస్సై తిరుపతి




**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 20 :** వీణవంక స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఈదునూరి వర్షిత్,తన టీం కలిసి రూపొందించిన ఆపరేషన్- జి అనే షార్ట్ ఫిలిం ఎస్ఐ ఆవుల తిరుపతి చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డ్రగ్స్ మొదట ఆసక్తిగా అనిపించవచ్చు,కానీ అవి ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేస్తాయి. డ్రగ్స్ అలవాటు వల్ల తీవ్రమైన వ్యాధులు,మానసిక ఒత్తిడి, ఆర్థిక నష్టం మరియు జీవిత అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.ఒక తప్పు నిర్ణయం మీజీవితాన్ని పూర్తిగా మార్చివేయవచ్చు. డ్రగ్స్‌కు ..నో చెప్పండి --- జీవితానికి యస్ చెప్పండి.మంచి స్నేహితులను ఎంచుకోండి, మీ లక్ష్యాలపై దృష్టి పెట్టండి. ఎవరికైనా డ్రగ్స్ సమస్య ఉంటే,వారికి సహాయం చేయమని ప్రోత్సహించండి.తెలివిగా ఉండండి. సురక్షితం గా ఉండండి. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,ఆధర్శ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈదునూరి నవీన్, వార్డు సభ్యులు చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతికతతో ఊపిరితిత్తుల వ్యాధులకు చెక్

**-ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున మాటూరు**
**-పెరుగుతున్న ఊపిరితిత్తుల సమస్యలు**
**- అధునాతన చికిత్సలే పరిష్కారం**
**-నగరంలో వాయు కాలుష్యంపై యుద్ధం.. ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఏప్రిల్ 20 :** ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవనశైలి,పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ వైద్య నిపుణులు పేర్కొన్నారు.నగరంలోని కోడెం కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హైటెక్ సిటీ ఆసుపత్రి ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున మాటూరు ఈ మేరకు వివరాలను వెల్లడించారు. అధునాతన చికిత్సగతంలో ఊపిరితిత్తుల సమస్యలకు కేవలం మెట్రో నగరాల్లోనే అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలు,సాంకేతికత వినియోగంతో ఎండో బ్రోన్కియల్ అల్ట్రాసౌండ్ , ఇతర నూతన డయాగ్నోస్టిక్ పరికరాల ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్, ఇతర జబ్బులను తొలి దశలోనే గుర్తించే అవకాశం కలిగింది. కోవిడ్ తర్వాత చాలా మందిలో ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గిందని, దీర్ఘకాలిక దగ్గు లేదా ఆయాసం ఉన్నవారు వెంటనే నిపుణులను సంప్రదించాలని వైద్యులు సూచించారు.ధూమపానానికి దూరంగా ఉండటం, కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం ద్వారా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ పల్మనాలజిస్టులు, వైద్య బృందంతో పాటు హాస్పిటల్స్ సిబ్బంది నరేష్, సాయి వెంకట్, విజయ్, అనుదీప్ ప్రతినిధులు పాల్గొన్నారు. అత్యుత్తమ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే తమ లక్ష్యమని డాక్టర్ నాగార్జున మాటూరి స్పష్టం చేశారు.

# రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దు

**-కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించాలి**
**-ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా భేగం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20 :** రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా భేగం అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మీమల్లారెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలోని వివో రాజ రాజేశ్వర గ్రామైఖ్యసంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం ఎపిఎం సరస్వతితో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్వింటాల్ వరి ధాన్యానికి 2389 రూపాయల మద్దతు ధరను ప్రకటించారని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల వారికి రైతులు 17శాతం మ్యాచర్ వచ్చే విధంగా వరి ధాన్యాన్ని ఆరబోసి సీరియల్ ప్రకారంగా విక్రయించి సహకరించాలని ఆమె కోరారు.ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింలు మాట్లాడుతూ రైతులకు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆయన కోరారు.వాతావరణ పరిస్థితులను చూసుకొని రైతులు వరి ధాన్యాన్ని ఆరబోయడం దగ్గరికి చేసుకోవడం చూసుకోవాలని ఆయన సూచించారు.ఎల్లారెడ్డిపేట మండలం లోని రాజన్నపేట ఎల్లారెడ్డిపేట బండలింగంపల్లి సింగారం హరిదాస్ నగర్ రాగట్లపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరాబేగం ఏపిఎం సరస్వతి స్థానిక సర్పంచులతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండేడి రాంరెడ్డి ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి గంట చిన్న లక్ష్మీ బుచ్చ గౌడు మెండే శ్రీనివాస్ యాదవ్ వద్దు సభ్యులు బాలకృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు నాయకులు వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్ రెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి సోషల్ మీడియా ప్రతినిధి భీపేట రాజకుమార్ ఏపిఎం మంగ్యా నాయక్ దేవేందర్ రైతులు బంధారపు ఎల్లారెడ్డి అంతేర్పుల తిరుపతి నేవూరి నరసింహారెడ్డి రావుల ఎల్లారెడ్డి రేపర్తి రాజిరెడ్డి గన్న నారాయణరెడ్డి రాజ రాజేశ్వరి గ్రామ సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయండి

**-హుజురాబాద్లో ఆర్టిసి కార్మికుల జేఏసీ ధర్నా**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 20 :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని డిపో ముందు ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ టి ఎస్ సింగ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడంతో పాటు యూనియన్ల పునరుద్ధ, వేతన సవరణ, పి ఆర్ సి బకాయిల చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు వేతనాలు పెరగక మరోవైపు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ భవిష్యత్తుపై కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించి ఎంతో చరిత్ర కలిగిన ఆర్టీసీ కోసం పనిచేస్తున్న కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వామ్ స్పందించకపోతే 22 నుండి సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎం రమేష్, ఏవి రాజం, సాధుల కిషోర్, బి రమేష్, తిరుపతి, మహిళా నేతలు, శ్రీలత, శ్రీదేవి, వనజా రెడ్డి, వసంత, భాగ్యలక్ష్మి, లక్ష్మి, ధనలక్ష్మి, ప్రభావతి, కరుణ, సుమలత, సత్యమ్మ, స్వర్ణలత, జ్యోతి, లలిత సంధ్య, మంజుల, కార్మికులు రమేష్, రాజబాబు, నరేష్, రమేష్, ప్రసాద్, నితిన్, బిఎస్ఎన్ఎల్ గౌడ్, రాజు, రవి, కమలాకర్, భాస్కర్, దిలీప్, శంకర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాటారం చేరుకున్న కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 20 :** సీఎం రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కమాన్‌పూర్ మండలం నుండి కాటారంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు బయలు దేరీ చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి మత్యశాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి మహమ్మద్ జావేద్ ఏం సి డైరెక్టర్ దాసరి గట్టయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి రాజయ్య మాజీ ఉపసర్పంచ్ బొజ్జ సాగర్ మైనార్టీ మండల అధ్యక్షుడు అప్సర్ మాజీ మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగునూరి నరసయ్య తాడిపల్లి సుమన్ మాజీ డైరెక్టర్ ఇనగంటి మురళి మనోహరావ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ కోలేటి బోనాల సత్యం గుంజపడుగు సదయ్య గోల్కొండ మల్లేశం ఎర్రబెల్లి రాములు బత్తిని శ్రీనివాస్ మల్లేష్ మల్లేష్ అనవేని లక్ష్మీరాజు బొంగాని వీరయ్య నల్లేల్లి శంకర్ మైనారిటీ నాయకులు ఖురేషి దావూద్ మల్లెల చిన్న తిరుపతి కొంతం శ్రీనివాస్ మంథని రామస్వామి ఐలి సత్తయ్య గడప సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 20 :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా..వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు),ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్‌తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 238 దరఖాస్తులు రాగా..అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన కృష్ణారెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్‌పార్టీ ఆద్వర్యంలో సోమవారం జరిగిన బారీ బహిరంగసభలో పాల్గొన డానికి వచ్చిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాజీ సింగల్ విండో అద్యక్షులు గుండారం కృష్ణారెడ్డి కలిశారు. సీఎం కేసీఆర్ కృష్ణారెడ్డి భుజంపై చేయి వేసి నిమురుతూ సిరిసిల్ల ప్రాంత పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి తాను ఏకంగా ఎల్లారెడ్డిపేట సింగల్ విండో అధ్యక్షునిగా 13 సంవత్సరాల పాటు సింగిల్ విండో చైర్మన్‌గా సమర్థవంతంగా పనిచేసి ప్రజల మన్ననలను పొందానని అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పనిచేస్తున్నట్లు మాజీ సిఎం కేసీఆర్‌తో కొద్దిసేపు ముచ్చటించారు.

# తరుగు, తేమ రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**-ప్రతి గింజను కొనుగోలు చేయాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**-హుజురాబాద్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**





**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 20 :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో అధికారులు, సిబ్బంది రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, తరుగు, తేమ పేరుతో ఇబ్బంది పెట్టొద్దని, రైతుల అకౌంట్లలో సకాలంలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు మార్కెట్ యార్డ్కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని,తూకం,హమాలి, రవాణా చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించ బోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు స్పష్టం చేశారు. నాడు రైతాంగాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడుకున్నారని, ఎరువులు విత్తనాల కొరత లేకుండా చూసారని, రైతు బంధు, రైతు బీమా అందించారని, కాళేశ్వర్వమ్ జలాలు అందించారని, అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కరోనా లాంటి కష్టపరిస్థితుల్లోనూ ధాన్యం కొన్నారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, మార్కెట్ చైర్మన్, కౌన్సిలర్లు గందె శ్రీనివాస్,జాన్నోజు భాస్కర్, సందమల్ల పుణ్య, సొల్లు సునీత,కాంగ్రెస్ నేత సందమల్ల బాబు,సొల్లు బాబు, సంద మల్ల నరేష్, దుబాసీ బాబు, బి ఆర్ ఎస్ నాయకులు కొండ్ర నరేష్, ఆర్ కె రమేష్,ఆకుల మొగిలి,మంద సమ్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ అధికారులు, ప్రజాప్రతి నిధులు,రైతులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది

**-మానవత్వ వాదిగా,హేతు వాదిగా,అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి మలయశ్రీ**
**-సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 20 :**

సాహిత్య రంగంలో అనేక స్వీయ అనుభవం,కవితా,రచనలపై ఆయనకున్న పట్టుదల ఎంతో శ్లాఘనీ యమైనదని,సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిదని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రేకుర్తి వాస్తవ్యులు ప్రముఖ కవి,రచయిత డాక్టర్ మలయశ్రీ ఇటీవల మృతి చెందడంతో సోమవారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మలయశ్రీ చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ వామపక్ష, అభ్యుదయ వాదిగా,కవితా రచనల పట్ల ఆసక్తితో అందులో అనేక మెళకువలు నేర్చుకొని,మానవాలి ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళ్లను అవగాహన చేసుకొని,వాటిని అధ్యయనం చేసి ఎన్నో రచనలు చేసి పుస్తకాల రూపంలో ప్రజలకు అందించిన రచయిత అని, కులాల,మతాల,మానవత్వానికి సంబంధించిన అంతర్లీన అంశాలపై ఎన్నో ,ఎన్నెన్నో కవితలు,సామెతలు వ్రాసారని,మానవతా వాదిగా దోపిడీ రహిత పరిపాలన కొనసాగాలని, అంతరాలు లేని సమాజం కావాలని కోరుకునే వారని,30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్



అధ్యక్షులుగా,సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో మలయశ్రీ రచించిన సామెతలు – హేతువాదం అనే పుస్తకాన్ని నాకు అంకితం చేయడం అత్యంత గొప్ప అవకాశంగా భావిస్తు న్నానని,డాక్టర్ మలయశ్రీ కవిగా, రచయితగా ,హేతువాదిగా,వామపక్ష అభ్యుదయ వాదిగా నీతి,నిజాయితీగా ఎంతో ఉన్నతమైన విలువలతో కూడా జీవితాన్ని గడిపారని,సాహిత్య రంగంలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేందుకు నావంతుగా కృషి చేస్తానని,ఎల్ఎండి లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న మేధో వికలాంగుల పాఠశా లలో మలయశ్రీ రచనలపై ఓ కార్య క్రమం నిర్వహిస్తామని,అలాంటి మహనీ యుని జీవిత లక్ష్యాలను నెరవేర్చేందుకు నేటి తరం వారు ముందుకు రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మి, పైడిపల్లి రాజు,సిపిఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ ఉన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 20 :** వందల ఏళ్ల కిందటే కుల, లింగ, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి.. తన బోధనలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బసవేశ్వరుడి జయంతి నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు పూలమాలలు



వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చెప్పినట్లు విద్యను నమ్ముకుని మనమంతా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్,ఉన్నత అధికారులు, వీరశైవ లింగాయత్ ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు న్యాలమడుగు శంకరయ్య, 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, లుక్క రాజేశం గాజుల స్వప్న కరుణాకర్ అంజయ్య ఆంజనేయులు, బాకం సంతోష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ..

# జెఏసి నేతల కలెక్టరేట్ ముట్టడి



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 20 :** హుజురాబాద్లో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కరీంనగర్లో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డు రద్దు చేయాలంటూ.. పెద్ద ఎత్తున కలెక్టరేట్ గేటు వద్ద నినా దాలు చేసారు.ప్ల కార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు డంపింగ్ యార్డు రద్దు చేయాలని కోరుతూ..వినతి పత్రాలు సమర్పించారు .ఈ సందర్భంగా జెఏసి నేతలు మాట్లాడుతూ..మొన్నటిదాకా ప్రశాంతం గా ఉన్న హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ వ్యవహారం నేడు చిచ్చు రేపుతోందని,ప్రజలంతా ముక్తకంఠంతో దీన్ని వ్యతిరేకిస్తున్నారని,డంపింగ్ యార్డులో కాలుష్యం పెరుగుతుందని, పర్యావరణానికి దెబ్బ పడుతుందని, కాలుష్యంతో ప్రజలు బతకలేని, గాలి పీల్చలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. గత నెల రోజులుగా డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళనలు జరుగుతున్నా యని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డంపింగ్ యార్డును రద్దు చేసినట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు. ఉన్నతాధికారులు ఇక్కడి పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి,సింగాపురం సర్పంచ్ సంపత్,జెఏసి నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి,గుడిపాటి జయపాల్ రెడ్డి,తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్,కొలిపాక సమ్మయ్య, బెల్లి రాజయ్య,తూర్పాటి రాజు,పసుల స్వామి,జయవర్ధన్,సందెల వెంకన్న, కొలిపాక వెంకటేష్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20 :** సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నా మని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచిఅర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 218 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట,ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ, ఈ సెక్షన్ సూపరిండెంట్, జీజీ హెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్డీఓ సిరిసిల్లకు -2 చొప్పున, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీపీఓ, నీటి పారుదల శాఖకు -3 చొప్పున, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్డీసీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు - 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు - 5 చొప్పున, ఆర్డీఓ వేములవాడకు -6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు - 7 చొప్పున, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లికి -11, గృహ నిర్మాణ శాఖకు -31, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు-35 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.